సిరి ఫిర్యాదుల విభాగం

సమస్య మీది... పరిష్కార మార్గం మాది

ఏ ప్రభుత్వ శాఖలోనైనా అవినీతి ఉన్నా లేదా మీరు ఏ శాఖ నుండి అయిన ఇబ్బందికి గురి అవుతున్నా మీ దృష్టిలో ఏదైనా సమస్య ఉంటే సిరి పత్రికకు తెలపండి. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని సిరి న్యూస్ కు సమాచారం అందించండి. మీ సమాచారాన్ని

**96978 89922, 77023 44303**

నంబరుకు వాట్సప్ చేయండి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడుతుంది.



తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, ఆగస్టు 02, 2025 | సంపుటి-1 సంచిక-233 పేజీలు-13

The Largest Readers Local Digital Daily






# తెలంగాణ అభివృద్ధే రాహుల్ గాంధీ లక్ష్యం!

- సీఎం రేవంత్ నేతృత్వంలో సంక్షేమ ఫలాలు
- సామాజిక న్యాయం కాంగ్రెస్ లక్ష్యం
- స్వార్థంతో దేశంలో ఓట్ల తొలగింపు
- ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షీ నటరాజన్
- బీసీ రంగు పూసుకుంటున్న కవిత
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్
- కాంగ్రెస్‌తోనే అందోల్ అభివృద్ధి
- ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ

## ఆందోల్‌లో జనహిత పాదయాత్ర సక్సెస్



3

దేశంలో సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ పోరాడుతుంటే, తెలంగాణ అభివృద్ధిక సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో పీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గంలోని సంగుపేట నుండి జోగిపేట వరకు ఆరు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. సంగుపేట చౌరస్తాలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ చీఫ్ పార్టీ జెండావిష్కరించారు. అనంతరం జోగిపేటలోని హనుమాన్ జంక్షన్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ..కొందరు స్వార్థ ప్రయోజనాల కొరకు దేశంలో ఓట్లు తొలగిస్తున్నారని విమర్శించారు. ఎన్నో రంగాల్లో వెనుకబడి పోయిన తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.. కాంగ్రెస్ లక్ష్యం పేదల అభివృద్ధి అని అన్నారు. అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రోద్బలంతో ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు రాహుల్ గాంధీ మార్గదర్శలతో ముందుకు అడుగు వేస్తున్నారని అన్నారు.

సంగారెడ్డి/ఆందోల్, (సిరిన్యూస్)



# పేదోళ్ల కల సాకారం

- వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు

6

# వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

- రైతుకు ఎరువు కొరత కలిగించొద్దు
- రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- సమయానికి మధ్యాహ్న భోజనం అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- బెజ్జంకి మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి పలు పర్యటనలు

2



బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన

# సామాజిక బాధ్యత

- ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ తో మంచి ఫలితాలు
- ఆపరేషన్ ముస్కాన్-11 ద్వారా 126 మందికి విముక్తి
- బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకోవద్దు
- 81 మంది పై కేసులు నమోదు
- సంగారెడ్డి ఎస్పీ పరితోష్ పంకజ్

5



# వైద్యాధికారులు సమయపాలన పాటించాలి

- రైతుకు ఎరువు కొరత కలిగించొద్దు
- రెవెన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- సమయానికి మధ్యాహ్న భోజనం అందించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- బెజ్జంకి మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి పలు పర్యటనలు





**సిద్దిపేట ప్రతినిధి, ఆగస్టు 1 (సిరి న్యూస్) :** వైద్యాధికారులు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. మండల కేంద్రంలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్యాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉదయం పది గంటల పదిహేను నిమిషాలు అయినా కూడా స్టాఫ్ నర్స్ లక్ష్మీ, అటెండర్ తప్ప ఆసుపత్రిలో సిబ్బంది ఎవరూ లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి సమయానికిరాని రోజుల్లో కంప్లైంట్ రాసి,డిఎం అండ్ హెచ్ ఓ కి పంపించి, సమయానికి రాని వారిపై యాక్షన్ తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కుక్క కాటుతో ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ వైద్యం బాగా చేస్తున్నారా,సమయానికి వస్తున్నారా అనే విషయాలను ఆరా తియ్యగా, ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని,నివారణ ఇంజక్షన్ వేయాలని,అటెండర్ ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మెరుగైన వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు అందించి ఎరువుల వివరాలను ఆరా తీశారు. కేంద్రంలో బోర్డుపై రోజు స్టాక్ వివరాలను నమోదు చేయాలని యజమాని మధు కి తెలిపారు. రిజిస్టర్ లు వెరిఫై చేస్తూ రైతులకు భూమి ప్రకారము ఎరువుల అందజేయాలని ఇష్టానుసారంగా ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్టాక్ రికార్డు రాయడంలో పలు సూచనలు చేశారు. గోదాంలో ఎరువులు పరిశీలించి, స్టాక్ రిజిస్టర్, సేల్స్ రిజిస్టర్ లో ఉన్న వివరాలకు మ్యాచ్ కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మసీ రిజిస్ట్రీ ఎన్ని చేశారని ఆరా తీసి పూర్తిచేయాలని ఏఈఓ కి తెలిపారు. స్టాకు గోదాం లో ఎరువులు సేల్స్ రిజిస్టర్ పూర్తి సమాచారాన్ని తీసుకురావాలని ఏడిఏ కి తెలిపారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 73 శాంక్షన్ కి 59 గ్రౌండింగ్ అయ్యాయని సెక్రటరీ తెలిపారు. నిర్మాణం లో కల్లూరు మంజుల, బండి పల్లి మానేవ్వ, బండిపల్లి రాజవ్వ, బండి పల్లి లక్ష్మీ ఇండ్లను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణం పూర్తి చేస్తే,అంతే వేగంగా మీ అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు. బేసిమెట్ పూర్తయినా కూడా పేమెంట్ రాలేదని లబిదారులు అడగగా, సెక్రటరీ బ్యాంక్ అకౌంట్ లో సాంకేతిక ప్రాబ్లం ఉందని, దానికి ఈ కేవైసీ చేసుకుంటే త్వరగా పేమెంట్ కి ఎలాంటి ఇబ్బంది కలగదని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజన ప్రక్రియను పరిశీలించారు. హాజరైన విద్యార్థులకు సరిపడ కూర వండట్లేదని సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు రోజు మానిటర్ చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం తప్పనిసరిగా ఉండాలని లేనియెడల సిబ్బందిని మార్చాలని ప్రిన్సిపల్ లను ఆదేశించారు. మండలాధికారులైన తాసిల్దార్, ఏం పి డి ఓ, ఎంఈఓ, తలో కొన్ని స్కూళ్లను పర్యవేక్షణ చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ ఐ సౌజన్య, ఎంపీవో తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి



జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హైమావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా, మండల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామాల్లో డ్రై డే యాక్టివిటీస్ మెరుగవ్వాలని,తప్పనిసరిగా ఈ వారం మొత్తం డ్రై డే ఇంప్లిమెంటేషన్ చెయ్యాలని ఆదేశించారు. పి ఎచ్ సి లలో డిప్యూటేషన్ లో ఉన్నారని ఇతరత్ర సాకులు చెప్తూ, విధులు నిర్వర్తించని డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డెంగ్యూ, మలేరియా, కేసులు వస్తె ఆ ప్రాంతం చుట్టూ ఫగింగ్, స్ప్రేయింగ్ చేసి చుట్టూ పబ్లిక్ ను అవేర్నెస్ చెయ్యాలని,ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పంచాయతీ అధికారులు శుభ్రం చేయాలన్నారు. ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే వివరాలను అరా తీస్తూ, రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో టి-హబ్ బృందం శాంపిల్స్ కలెక్ట్ చేసి,పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కొంతమంది పిఎచ్ సి, సిఎచ్ సి పరిధిలోని ఆశాలు, ఏఎన్ఎంలు ప్రసవాలు ప్రవేట్ ఆసుపత్రి కి పంపిస్తున్నట్లు వివరాలు క్లుప్తంగా తన వద్దకు తీసుకురావాలని కోరారు. పిఎచ్ సి, సిఎచ్ సి లలో డాక్టర్ నుండి సిబ్బంది వరకు సమయానికి ఆసుపత్రి లో ఉండాలని,ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో టిబి ముక్తా భారత్ లో భాగంగా ఆశాలు గుర్తించిన వారికి స్క్రీనింగ్, టెస్టింగ్, ట్రీట్మెంట్ ప్రక్రియ పూర్తి చెయ్యాలని కోరారు. కుకునూరు పల్లి పిఎచ్ సి, రాజీవ్ రహదారి పక్కన గల పి ఎచ్ సి లలో తప్పనిసరి 108 వెహికల్ పెట్టాలని ఆదేశించారు.

# అర్ధరాత్రి హాస్టల్ తనిఖీ

- అదనపు కలెక్టర్ నగేష్
- విద్యార్థులకు అందుతున్న వసతులపై పూర్తి స్థాయి ఆరా

**పాపన్నపేట ఆగస్టు 01 (సిరి న్యూస్)** విద్యార్థులకు కల్పించే సౌకర్యాలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. దీనిలో భాగంగా,శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో అదనపు కలెక్టర్ నగేష్ పాపన్నపేట మండలం కొత్తపల్లిలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా హాస్టల్‌కు వెళ్లిన అదనపు కలెక్టర్, అక్కడ పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా అనే విషయాన్ని నేరుగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు.

విద్యార్థిలకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా, అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అన్ని సౌకర్యాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీతో హాస్టల్ సిబ్బంది అప్రమత్తమయ్యారు.





- సీఎం రేవంత్ నేతృత్వంలో సంక్షేమ ఫలాలు
- సామాజిక న్యాయం కాంగ్రెస్ లక్ష్యం
- స్వార్థంతో దేశంలో ఓట్ల తొలగింపు
- ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షీ నటరాజన్

# తెలంగాణ అభివృద్ధే రాహుల్ గాంధీ లక్ష్యం!

## ఆందోల్‌లో జనహిత పాదయాత్ర సక్సెస్

**సంగారెడ్డి /ఆందోల్, ఆగస్టు 1(సిరిన్యూస్):** దేశంలో సామాజిక న్యాయం కోసం రాహుల్‌గాంధీ పోరాడుతుంటే, తెలంగాణ అభివృద్ధిక సీఎం రేవంత్‌రెడి కృషి చేస్తున్నారని ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జి మీనాక్షీ నటరాజన్ తెలిపారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో పీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన జనహిత పాదయాత్రలో ఆమె పాల్గొన్నారు. నియోజకవర్గంలోని సంగుపేట నుండి జోగిపేట వరకు ఆరు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. సంగుపేట చౌరస్తాలో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ చీఫ్ పార్టీ జెండావిష్కరించారు. అనంతరం జోగిపేటలోని హనుమాన్ జంక్షన్ వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా మీనాక్షీ నటరాజన్ మాట్లాడుతూ..కొందరు స్వార్థ ప్రయోజనాల కొరకు దేశంలో ఓట్లు తొలగిస్తున్నారని విమర్శించారు. ఎన్నో రంగాల్లో వెనుకబడి పోయిన తెలంగాణను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.. కాంగ్రెస్ లక్ష్యం పేదల అభివృద్ధి అని అన్నారు. అందోల్ నియోజకవర్గం అభివృద్ధికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రోద్బలంతో ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు రాహుల్ గాంధీ మార్గదర్శలతో ముందుకు అడుగు వేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ కోసమే పనిచేస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని రేవంత్ సర్కార్ కల్పించిందన్నారు.

### బీసీ రంగు పూసుకుంటున్న కవిత... టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ చేస్తే తానే బీసీలకు న్యాయం చేస్తున్నట్లు ఎమ్మెల్సీ కవిత రంగు పూసుకుంటుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. జోగిపేటలో ఆయన మాట్లాడుతూ బనకచర్ల పాపం కేసీఆర్, హరీష్‌రావులదేనన్నారు. కేసీఆర్, హరీష్‌రావు సంతకాలు పెట్టడం వల్లనే ఆంధ్రలో బనకచర్ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. తెలంగాణ నీటిని ఆంధ్రకు అమ్మివేశారని ఆరోపించారు. ఈనాడు సీఎం రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకువస్తున్నాడని తెలిపారు. హరీష్‌రావు నోరు విప్పితే అన్నీ అబద్ధాలేనని అన్నారు. ఈరోజు పాపాలు పెరిగిపోయి కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమయ్యారని, ప్రజా పాలన అందించే కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేవని, కేవలం కల్వకుంట్ల ఫ్యామిటీకి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయన్నారు. కేసీఆర్ కూతురు కవిత ఏ పార్టీలో ఉందో చెప్పాలన్నారు. 42 శాతం బీసీ రిజిర్వేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే ఈరోజు కవిత రంగులు పూసుకుంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు రూ.6,500 కోట్ల వడ్డీని కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 11 నెలల్లోనే 65వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3 కోట్ల రేషన్ కార్డులు అందించిన ఘనత కూడా మాదేనన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ నయవంచన చేస్తుందన్నారు. బీసీ డిక్లరేషన్ కోసం అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు ఓటేసి కేంద్రంలో మోసం చేస్తుందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడి నేతృత్వంలో కొట్లాది, పోరాడి 42 శాతం బీసీ రిజర్వేషన్ ఖరారు చేయిస్తామన్నారు. ఎన్నికలప్పుడు బీజేపీ కులం, మతాల పేరిట రాజకీయం చేస్తుందని, దేవుని పేరు చెప్పుకొని ఓట్లు అడుక్కుంటుందన్నారు. పీసీసీ చేపట్టిన జనహిత పాదయాత్ర జనాలతో మమేకమవ్వడానికేనని, ఇది ఓట్ల కోసం చేపట్టిన పాదయాత్ర కాదన్నారు. రానున్న మూడేళ్ళలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో వంద సీట్లు సాధించడం ఖాయమని జోస్యం చెప్పారు.






### కాంగ్రెస్‌తోనే ఆందోల్ అభివృది.. ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ

మంత్రి దామోదర రాజనర్సింహ్మా మాట్లాడుతూ ఆందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగిందని, ఇప్పుడు మరింత అభివృద్ధి చెందుతుందని ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ్మా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సమాజ హితం కోసం పనిచేసే పార్టీ అని తెలిపారు. రాహుల్ గాంధీ నినదించిన నఫ్రత్ చోడో..భారత్ జోడో అనే నినాదం స్ఫూర్తినిచ్చిందన్నారు. మాటిస్తే నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉమ్మడి జిల్లాలో ఆందోల్ నుండి పాదయాత్ర చేపట్టారని, రాహుల్ గాంధీ జోడో యాత్ర, నేడు మీనాక్షి నటరాజన్ జనహిత యాత్ర ఇక్కడి నుండే ప్రారంభించారని తెలిపారు. ఆందోల్ గడ్డకు చరిత్ర ఉందని, 67 ఏళ్ళుగా తమ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటూ కాపాడుతుందని గుర్తు చేశారు. అనేక సంక్షేమ పథకాలు ఆందోల్ నియోజకవర్గంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరయ్యాయని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడానికి ప్రభుత్వం వడ్డీలేని రుణాలను అందిస్తుందన్నారు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఆరోగ్య శ్రీ వంటి పథకాలు అందించడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక రూ.15 కోట్ల ఆరోగ్యశ్రీ సేవలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రులను పునరుద్దరిస్తూ మెరుగైన వైద్యం పేదలకు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. ఈ ఏడాది వరకు లక్ష ఉద్యోగాలు ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు టైర్ పంక్చర్ చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అధికారంలో ఉండగా పాదయాత్ర చేస్తారా అని కొందరు అంటున్నారని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం మేము కష్టపడుతునే ఉంటామన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు ఏమేం చేశామో చెప్పడానికే పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఇస్తే అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, నాయకులు కాట శ్రీనివాస్‌గౌడ్, త్రిష రాజనర్సింహ్మా, నిర్మలా జగ్గారెడ్డి, ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు.









# అందోల్‌లో జనహిత పాదయాత్ర

అందోల్ లో కాంగ్రెస్ జనహిత పాదయాత్ర సక్సెస్ అయ్యింది.. మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపుతో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివచ్చారు. సంగుపేట చౌరస్తా లో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘన స్వగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. సంగుపేట చౌరస్తా నుండి జోగిపేట పార్టీ కార్యాలయం వరకు ఘనంగా జనహిత పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రలో యువకులు , మహిళా కార్యకర్తలు ఉత్సహంగా పాల్గొన్నారు. ఈ పాదయాత్ర లో ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు దామోదర్ రాజనర్సింహా , పొన్నం ప్రభాకర్ , వివేక్ , ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే డా . సంజీవ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, యువ నాయకురాలు త్రిష రాజనర్సింహా పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను పరిశీలించారు.

- సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)















# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజిక బాధ్యత

- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 1 (సిరి న్యూస్) :** బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అని, బాల కార్మికులకు విముక్తి కల్పించడానికి, ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ పేర్లతో రెండు నెలల పాటు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా బాలకార్మికులకు విముక్తి కల్పించి, పాఠశాలలకు పంపించడం జరుగుతుందని అన్నారు. గల నెల రోజులుగా అనగా జూలై 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా వివిధ శాఖలు పోలీసు శాఖ, చైల్డ్ లేబర్, సి.డబ్ల్యూ.సి, డి.సి.పి.యు. విద్యాశాఖ, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ మొదలైన శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి, ఆపరేషన్ ముస్కాన్-11 ను విజయవంతం చేయడం జరిగిందని, ఆపరేషన్ ముస్కాన్-11 టీం ను జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ఆపరేషన్ ముస్కాన్-11 లో భాగంగా ఈ సంవత్సరం మొత్తం 126 మంది బాల కార్మికులను రక్షించడం జరిగింది. వీరిలో 119మంది బాలురు, 07మంది బాలికలు ఉన్నారని, బాలలను కార్మికులుగా పనిలో పెట్టుకున్న యజమానులపై 81 కేసులు నమోదు చేయడం జరిగిందని, అట్టి వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 18




సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నా, వెట్టిచాకిరికి గురి చేసినా, బలవంతంగా బిక్షాటన చేయించినా, పశువుల కాపరులుగా, కిరాణం దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, ఇటుక బట్టీలు, పౌల్ట్రీ ఫామ్ లు ఇతర ప్రదేశాలలోనూ పని చేయించడం, చట్టరీత్యా నేరం, ఎవరైనా పై చర్యలకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్టరిత్య క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాల కార్మికులు ఎవరైన కనిపించినట్లయితే చైల్డ్ లైన్ నెంబర్ 1098 లేదా డైల్ 100కు గాని సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఎంతో ముఖ్యం

- బడీడు పిల్లలు బడిలో ఉండాలి
- పోలీస్ కమిషనర్ అనురాధ

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 1 (సిరి న్యూస్) :** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, బడీడు పిల్లలను బడిలో చేర్పించడం కోసం అధికారులు ఎప్పటికప్పుడు కృషి చేయాలని పోలీస్ కమిషనర్ అనురాధ కోరారు. ఆపరేషన్ ముస్కాన్ జూలై నెల రోజుల పాటు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ -11 లో భాగంగా పోలీస్ అధికారులు సిబ్బంది, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంటు అధికారులు, సిబ్బందితో నెల రోజులపాటు రిస్క్యూ ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. రిస్క్యూ ఆపరేషన్ లో 94 మందిలో మగ పిల్లలు 84,ఆడపిల్లలు పది మంది ఉన్నారని, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్గడ్, నేపాల్, బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మేఘాలయ రాష్ట్రాలకు చెందిన పిల్లలను వారి తల్లిదండ్రులకు, బంధువులకు అప్పగించడం జరిగిందని,బాల కార్మికులతో పనిచేయించుకుంటున్న యజమానులపై జిల్లాలో 27 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. రిస్క్యూ చేసిన వారిలో కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో పనిచేస్తూ పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, ఇటుక బట్టీలలో, బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులను,




బంధువులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి అప్పగించడం జరిగిందన్నారు. బాల కార్మికులతో పని చేయించిన సంబంధిత షాపు యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంవత్సరం పొడవునా ఏ రోజైనా ఎప్పుడైనా ఎక్కడైనా బాల కార్మికులతో పనిచేయించినట్లు కనబడితే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# ముఖం చూపించాల్సిందే!

- ప్రారంభమైన ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్
- దుమ్మాలకు ఇక చెల్లు చీటీ



**ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ఇక ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్)) హాజరు అమలు చేయాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డీఈఓలు ఆయా ఎంఈఓలు, హెచ్ఎంలను గురువారం ఆదేశించారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా టీచర్ల ముఖగుర్తింపు హాజరును అమలు చేస్తున్నారు. అక్కడ విజయవంతం కావడంతో నేటి(శుక్రవారం )నుంచి రాష్ట్రవ్యాప్తంగా తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, యూఆర్ఎస్, టీజీఆర్ఈఐఎస్‌లలో అమలు చేయడం ఆరంభించారు.**

(పటాన్ చెరు, సిరి న్యూస్)

### డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా..

ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నారు. అందుకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్) యాప్‌ను వినియోగిస్తున్నారు. ఇదే యాప్ ద్వారా హెచ్ఎంలు, టీచర్ల, నాన్ టీచింగ్ ఉద్యోగుల ముఖ గుర్తింపు హాజరు అమలుచేయనున్నారు. హెచ్ఎంలు తమ సెల్‌ఫోన్‌లోని డీఎస్ఈ యాప్‌లో టీచర్ మాడ్యూల్ టీచర్లకు, నాన్ టీచింగ్ మాడ్యూల్‌లో నాన్‌టీచింగ్ సిబ్బందికి రిజిస్ట్రేషన్ చేయాలి. ఫొటో తీసి వారి వివరాలు, పాఠశాల సమయం తదితర వివరాలు అప్‌లోడ్ చేయాలి. రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది తమతమ సెల్‌ఫోన్లలో సంబంధిత యాప్‌లో ఇక ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ తీసుకోవచ్చు. నేటినుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్‌ను కూడా ఇస్తారు. పాఠశాలలోనే ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సి. ఒకవేళ సెలవు పెడితే తప్పనిసరిగా యాప్‌లో రిక్వెస్ట్ పెట్టుకోవాల్సి ఉంటుంది. దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు డీఈఓలకు డెమో ఇచ్చినట్లు సమాచారం. విద్యార్థులకు ఇప్పటికే ముఖ గుర్తింపు హాజరు తీసుకుంటున్నప్పటికీ కొన్నిపాఠశాలల్లో అమలు చేయటంలేదు. ఇందుకు పలు కారణాలు చూపుతున్నారు. పీఎస్‌లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, యూపీఎస్‌లు, హైస్కూళ్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పనివేళలున్నాయి. టీచర్లు ఉదయం నిర్దేశించిన సమయం కంటే ముందుగానే, సాయంత్రం విధుల సమయం ముగిశాక అంటే రోజుకు రెండుసార్లు ముఖ గుర్తింపు హాజరు తీసుకోవాల్సింటుంది.

### ఇప్పటికే కలెక్టర్ ప్రతీరోజు సమీక్ష

మెదక్ జిల్లాలో ఇప్పటికే విద్యార్థులకు తీసుకుంటున్న ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రతీరోజు సమీక్షిస్తున్నారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య కూడా ఇటీవలె ఝరాసంగం, హత్నూర మండలాల్లో పర్యటన చేసినప్పుడు పలు స్కూల్లు తనిఖీ చేశారు. అలాగే హాజరు తక్కువగా ఉన్న పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఇప్పుడు టీచర్ల ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను సైతం కలెక్టర్ ఏ రోజుకా రోజు పర్యవేక్షించే అవకాశం ఉంది. మరోవైపు డీఈఓ కార్యాలయాల్లో డ్యాష్ బోర్డులు ఏర్పాటు చేస్తారు. డీఈఓలు కూడా టీచర్ల అటెండెన్స్‌ను పర్యవేక్షిస్తారు.

### డుమ్మాకు చెక్‌పడినట్లేనా..

విధులకు డుమ్మా కొట్టే కొందరు టీచర్లకు ముఖ గుర్తింపు హాజరుతో చెక్‌పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. జిల్లా కేంద్రాలనుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే టీచర్లు కొందరు సక్రమంగా విధులు నిర్వర్తించడంలేదనే ఆరోపణలున్నాయి. ఆలస్యంగా వెళ్లడం, సాయంత్రం నిర్దేశించిన సమయం కంటే ముందే వెళ్లిపోవడంలాంటివి జరుగుతున్నాయి. సంగారెడ్డి జిల్లా కేంద్రం తో పాటు మెదక్, సిద్దిపేట జిల్లా కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాలకు, వాహనాలు, బస్సుల ద్వారా, గ్రామీణ ప్రాంతాలకు షటిల్ సర్వీస్ చేసే టీచర్లు ఉన్నారు. ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌తో వారికి ఇబ్బందులు తప్పవని భావిస్తున్నారు. డీఈఓలతోపాటు హైదరాబాద్‌లోని రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ అటెండెన్స్‌పై ప్రతీరోజు పర్యవేక్షిస్తారు. స్కూల్ ఆవరణలో మాత్రమే ఈ యాప్ నమోదు చేయాల్సి ఉంటుంది.

# పేదోళ్ల కల సాకారం



- వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు
- ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు



**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారెంటీలలో భాగంగా పేదోళ్ల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అర్హులైన పేదలకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని సదుద్దేశంతో పథకాన్ని రూపొందించింది. మంజూరైన ప్రతి ఇంటికి జియో ట్యాగ్ చేయాలని, బేస్మెంట్ వరకు పూర్తయిన లబ్ధిదారుల ఖాతాల్లో లక్ష మొత్తాన్ని జమ చేస్తున్నారు.**

నారాయణఖేడ్, (సిరి న్యూస్)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నారాయణఖేడ్ ముందుంజలో కొనసాగుతుంది. నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నారాయణఖేడ్, కల్హేర్, నిజాంపేట్, సిర్గాపూర్, కంగ్టి, నాగలిగిద్ద, మనూరు మండలాలతో పాటు మెదక్ జిల్లాలోని పెద్ద శంకరం పేట మండలం కలిపి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగింది. ఇందిరమ్మ గృ హ నిర్మా ణ కింద ఇప్పటికే లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేసిన విషయం విధితమే. మంజూరైన ప్రతి ఇంటికి తప్పకుండా ముగ్గు వేసి జియో ట్యాగ్ చేస్తున్నారు.

### నియోజకవరానికి 3,500 ఇండ్లు మంజూరు

నారాయణఖేడ్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరుకగా 1,541 ఇంటి నిర్మాణంకు మార్కింగ్ వేసి జియో ట్యాగింగ్ చేశారు. ఇప్పటి వరకు 343 ఇండ్లకు బేస్మెంట్ స్థాయి వరకు పనులు పూర్తికాగా బేస్మెంట్ పూర్తి చేసుకున్న 206 లబ్ధిదారులకు ఒకొక్కరికి లక్ష చొప్పున నిధులు ఆయా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. మిగిలి లబ్ధిదారులకు డబ్బులు త్వరలో వారి ఖాతాలో జమ అవుతాయన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రూ.12 కోట్లు విడుదల చిసినట్లు అధికారులు తెలిపారు.

### మోడల్ హౌస్

నారాయణఖేడ్, మనూర్ మండల కేంద్రాలలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నాగలిగిద్ద, సిర్గాపూర్ మండల కేంద్రాలలో మోడల్ హౌస్ నిర్మాణ పనులు సాగుతున్నాయి.

### పైలెట్ ప్రాజెక్టు గ్రామాలు :

నారాయణఖేడ్ మండలం జూకల్, కల్హేర్ మండలం రాపర్తి, కంగ్టి మండల గాంధీ నగర్, మనూర్ మండలం దుదుగొండ, సిర్గాపూర్ మండలం గైరాన్ తండా (డబ్ల్యు), నాగలి గిద్ద మండలం ఇరక్ పల్లి గ్రామాలను పైలెట్ ప్రోజెక్టుగా ఎంపిక చేశారు.

### అధికారుల పర్యవేక్షణ:

నిజాంపేట్, మనూర్, నాగలిగిద్ద మండలాలకు హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, కల్హేర్, కంగ్టి, సిర్గాపూర్ మండలాలకు హౌసింగ్ ఏఈ అంకుష్, నారాయణఖేడ్ మండలంతో పాటు ఖేడ్ మున్సిపాలిటీలో హౌసింగ్ ఏఈ వంశీ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి హౌసింగ్ పీడీ, డీఈ ఈలు నిరంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తు, పనులను పర్యవేక్షిస్తున్నారు.

### ఇంటి నిర్మాణంకు రూ. 5లక్షలు:

బెస్మిట్ నిర్మించిన తరువాత మొదటి బిల్లు రూ. 1 లక్ష, గోడలు కట్టిన తరువాత రెండవ బిల్లు రూ.1 లక్ష, స్లాబ్ వేసిన తర్వాత మూడవ బిల్లు రూ. 2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తి అయిన తర్వాత (మరుగు దొడ్డి, ప్లాస్టరింగ్, తలుపులు అమర్చిన తర్వాత చివరి బిల్లు రూ.1 లక్ష మొత్తం రూ.5 లక్షలు అందించబడుతుంది.

### ప్రోరెంటేషన్ పై అవగాహన

ఇందిరమ్మ ఇల్లు అర్బన్ మున్సిపాలిటీలో ప్రోరెంటేషన్ కార్యక్రమం పై నారాయణఖేడ్ మండల పరిధిలోని జూకల్ తండాలో జరిగింది. లబ్ధిదారులు చేపట్టాల్సిన ఇంటి నిర్మాణం, బిల్లులు అందే విధానంపై, నిర్మాణం జరిగిన ప్రదేశంలో ఆన్లైన్లో ఫోటోలు అప్లోడ్ చేయడంపై అవగాహన కల్పించారు. అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు అధికారుల సూచన మేరకు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

### సాండ్ బజార్ ద్వారా ఇసుక సరఫరా

సంగారెడ్డి జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకుగాను నారాయణఖేడ్, ఆందోల్, జహీరాబాద్ నియోజకవర్గాలలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేయనున్నారు. నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్, నారాయణఖేడ్ మండల కేంద్రాలలో సాండ్ బజార్ ను ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి నుండి ప్రతి ఒక్క లబ్ధిదారునికి 8 ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉచితంగా సరఫరా చేయనున్నారు.

### హౌసింగ్ డి ఈఈ సతీష్ తివారి

ఇందిరమ్మ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు మంజూరైన ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, హౌసింగ్ పీడీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తాం. పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటాం.

### డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్

పది సంవత్సరాలుగా ఎదురుచూసిన పేదోళ్ల సొంతింటి కల కాంగ్రెస్ హయాంలో సహకారం కానుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నాం. అందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ద్వారా నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలతో పాటు ఉచితంగా 8 ట్రాక్టర్ల ఇసుకను సరఫరా చేస్తున్నాం. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియా. పైలెట్ గ్రామాలను ఎంపిక చేసి లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేశాం. ఎవరు కూడా అధైర్య పడకండి ప్రతి సంవత్సరం మార్చి నెలలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తాం.



# ఆహ్లాదకరమైన వాతావరణంలో కాటేజీలు



- అర్బన్ ఫారెస్ట్ పార్క్ కాటేజీలు పరిశీలించిన
- కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, ఆగస్టు 1 (సిరి న్యూస్):** నర్సాపూర్ పర్యటనలో భాగంగా శుక్రవారం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను సందర్శించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కాటేజ్ ల నిర్మాణాలు పూర్తి చేసుకుని చివరి దశలో ఉన్నందున కాటేజీ పనులను సంబంధిత అటవీ శాఖ సిబ్బందితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ యాత్రికుల సౌకర్యార్థం సుమారు 42 కాటేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందని , ప్రస్తుతం 22 కాటేజీలు నిర్మాణాలకు పూర్తి చేసుకుని ఈ నెల ఆఖరు వరకు ముఖ్య అతిథులచే ప్రారంభించుకుని యాత్రికలకు అందుబాటులోకి తీసుకువస్తామని . నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటుందని, చూడచక్కని ప్రాంతంగా వెలసిల్లుతూ యాత్రికుల మదిని కట్టిపడేస్తుందని ఆయన అన్నారు. ఎంతోమంది ప్రకృతి ప్రేమికులు, యాత్రికులు సెలవు దినాలలో అర్బన్ ఫారెస్ట్ పార్క్ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణంలో కుటుంబ సభ్యులతో రోజంతా సంతోషదాయకంగా గడుపుతారని మరింత సౌకర్యాలు యాత్రికులకు కల్పించాలని ఉద్దేశంతో కాటేజీ నిర్మాణాలు చేపట్టామని చెప్పారు.

# నానో ఎరువుల వాడకం మేలు

- రసాయన ఎరువుల వాడకంతో నేల కాలుష్యం
- నానో ఎరువులతో సుస్థిర దిగుబడులు
- రైతులకు శాస్త్రవేత్తల అవగాహన

**కౌడిపల్లి ఆగస్టు 1 (సిరి న్యూస్):** నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడినటువంటి నానో ద్రవ రూపంలో ఉన్నటువంటి యూరియా , డిఏపీలను వాడినట్లయితే రైతులకు తక్కువ ఖర్చుతో రైతలు సుస్తిర దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ,శాస్త్రవేత్తలు ప్రతాపరెడ్డి ,సంబాజీ దత్తాత్రేయ నల్కర్ లు సూచించారు. మండల పరిధిలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రం నానో ఎరువుల ఉపయోగించే విధానం, వాటి వలన కలిగే లాభాల గురించి మెదక్ జిల్లా వ్యవసాయ విభాగం, కృషి విజ్ఞాన కేంద్రం , కోరమండల్ ఫర్టిలైజర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులతో చర్చా గోష్టి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దేవ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి, మాట్లాడుతూ రైతులు సాంప్రదాయబద్ధంగా ఉన్నటువంటి డిఏపి యూరియా వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులతో పాటుగా నేల నీరు కాలుష్యం ఏర్పడుతుంది నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించబడినటువంటి నానో ద్రవ రూపంలో ఉన్నటువంటి యూరియా , డిఏపీలను వాడినట్లయితే రైతులకు తక్కువ ఖర్చుతో రైతలు సుస్తిర దిగుబడులు పొందవచ్చని సూచించారు. అలాగే డాక్టర్ సంబాజి దత్తాత్రేయ నల్కర్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, కృషి విజ్ఞాన కేంద్రం మాట్లాడుతూ రైతులు సమీకృత వ్యవసాయ విధానాలు అవలంబిస్తూ, పంట మార్పిడి చేస్తూ నేల ఆరోగ్యం పెంపొందిస్తూ అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. డాక్టర్ ఎన్ ప్రతాపరెడ్డి, శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులు మట్టి నమూనా పరీక్షల




ఆధారంగా వివిధ పంటలలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక రాబడులు పొందాలని సూచించడం జరిగింది. అలాగే ఏడిఏ రాజ నారాయణ మాట్లాడుతూ నానో యూరియా, నానో డి.ఏ.పి విశిష్టతను రైతులకు వివరిస్తూ ఈ నానో ఎరువుల ఉపయోగించే విధానం రైతులకు తెలుపుతూ రైతులు ఈ నానో ఎరువులను విరివిరిగా వాడి మంచి లాభాలు పొందాలని సూచించడం జరిగింది. అలాగే కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధి రోషన్ మాట్లాడుతూ నానో ఎరువుల తయారీ విధానం నానో ఎరువుల ఆవశ్యకత గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రతినిదులు భాస్కర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో లాభాలు



**కౌడిపల్లి ఆగస్టు 1 (సిరి న్యూస్):** రైతులు వరి పంట కు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటతో సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ, ఉద్యాన వన అధికారులు సూచించారు. శుక్రవారం కౌడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ లో 5 ఎకరాలు తునికి లో 5 ఎకరాలలో ఆయిల్ పామ్ చెట్లను నాటారు. వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ వారికి ప్రత్యామ్నాయ పంటగా ఆయిల్ ఫామ్ సాగు లాభాలను ఇస్తుందన్నారు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి ఉంటుందన్నారు రైతులు విభిన్న సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ స్వప్న , , ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ మౌనిక ,ఏ ఈ ఓ నరేందర్,,రైతు కొర్ర శ్రీను పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్‌గా గ్రేస్ బాయ్ బాధ్యతల స్వీకరణ



- ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తా
- గ్రేస్ బాయ్

**నార్సింగి, ఆగస్టు 1 (సిరి న్యూస్) :** మండల నూతన తహశీల్దార్ గా గ్రేస్ బాయ్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షేక్ కరీం గురువారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో విధులు నిర్వహిస్తున్న గ్రేస్ బాయ్ ను ఇక్కడకు తహశీల్దార్ గా బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ గ్రేస్ బాయ్ మీడియా తో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తన పరిధి లోని సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రెవెన్యూ, కుల, ఆదాయ ధృవీకరణ మొదలగు తమ కార్యాలయ సేవలను అర్హులకు అందిస్తానని అన్నారు. మండల ప్రజలకు భూ సమస్యలు ఉంటే భూ భారతీ చట్టం ప్రకారం తమ పరిధిలో ఉంటే వెంటనే, లేదా పై అధికారుల సమన్వయం తో పరిష్కరిస్తానని, ప్రజలు తనను నేరుగా తన కార్యాలయం లో తమ సమస్యలను తెలుపాలని చెప్పారు. మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అందుకు ప్రజలు, నాయకులు సహకారం అందించాలని గ్రేస్ బాయ్ విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామయంపేట ఆగస్టు 1 (సిరి న్యూస్):** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన వగ్గు లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం విషయం గ్రామ బి ఆర్ ఎస్ కార్యకర్తలనుండి తెలుసుకున్న బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి వారి కుటుంబానికి రూ. 5000 రూపాయల ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షులు చిట్టిమల్లి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తాటిపల్లి రాంకీ, శ్రీకాంత్ సాగర్, శ్రవణ్ గౌడ్, పాపయ్యగారి నరసింహులు, వగ్గు కృష్ణ, బబ్లూ శ్రీకాంత్, వగ్గు రమేష్ రఘుపతి సాగర్, పవన్ సాగర్, కిశోర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మేము అర్హులం కాదా?

- ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఇష్టారాజ్యం

**కొల్చారం ఆగస్టు 1 (సిరి న్యూస్) :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ప్రకటించింది. కానీ కొల్చారం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేము చెప్పిన వారికే ఇల్లు ఇప్పిస్తాం అంటూ ఒంటెద్దు పోకడ పోతున్నారు. గ్రామానికి చెందిన కన్నెబోయిన వినోద మాట్లాడుతూ మా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయి నాడని తనకు ముగ్గురు పిల్లలు అని గత ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కూలిపోవడంతో బతుకుదెరువు కోసం హైదరాబాదు వెళ్లి కూలి నాలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇంకా ఎన్నేళ్లు పట్నం బతుకు



బ్రతకగలం మాకు వ్యవసాయం ఆస్తిపాస్తులు ఏమీ లేవు ప్రభుత్వం పక్కా ఇల్లు ఇస్తుంది అంటే దరఖాస్తు పెట్టుకున్నాం ఇటీవల పంచాయతీ కార్యాలయంలో ప్రకటించిన జాబితాలో పేరు వచ్చింది. కానీ మాకు ఇల్లు రాకుండా అధికార పార్టీకి చెందిన గ్రామ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీలోని కొంత మంది మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి మాకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరు.

# కొల్చారం ఎస్ఐగా అహమ్మద్ మోహినుద్దీన్



**కొల్చారం ఆగస్టు 1 (సిరి న్యూస్):** కొల్చారం మండల ఎస్సైగా అహ్మద్ మోహినుద్దీన్ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన మహమ్మద్ గౌస్ పదవి విరమణ చేయడంతో నార్సింగ్ లో పనిచేస్తున్న మొహీనుద్దీన్ కొల్చారం ఎస్ హెచ్ ఓ గా. బాధ్యతలు స్వీకరించారు

# అపరిశుభ్రంగా మండల కార్యాలయం!

- పట్టించుకోని అధికారులు
- మండల కేంద్రంలో ఇలా.. గ్రామాల పరిస్థితి ఏంటి..?





**టేక్మాల్ ఆగస్టు 1 (సిరి న్యూస్) :** పారిశుద్ధం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాలను సైతం మండల స్థాయి అధికారులు తుంగలో తొక్కుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ శాఖ చూసిన ఏమున్నది గర్వకారణం సర్వం పారిశుద్ధ లోపంతో దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం వెలుగు సమైక్య కార్యాలయం ఉపాధి హామీ రైతు వేదిక చుట్టూ చెత్తాచెదారంతో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలను పారిశుధ్య లోపం లేకుండా చూడాల్సిన అధికారి కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో అస్తవేస్తంగా ఉండడంతో అధికారుల పనితీరును ప్రజలు వెక్కిరిస్తున్నారు. కార్యాలయం ముందు నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలు గడ్డి పెరిగి పోయాయి పట్టపగలే దోమలు శైరవిహారం చేస్తున్నాయి, కార్యాలయాలకు వచ్చే ప్రజలకు పగటి దోమలు కుడితే డెంగ్యూ మలేరియా వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదనకు గురవుతున్నారు. రైతు వేదిక ముందు గుంత ఉండడంతో వర్షపు నీరు చేరి బుర్దమయంగా మారుతుంది. మండల కార్యాలయ ఆవరణలో గత ప్రభుత్వం నిర్మించిన మోడల్ హౌస్ లో చిత్తా చిదారాలను నింపి అలాగే వదిలేశారు. ఈ మోడల్ హౌస్ ను చెత్తాచెదారాన్ని ఖాళీ చేసి ఏ శాఖకు ఇచ్చిన వాడుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా చెత్తాచెదారంతోనే గత కొన్నిలుగా ఉండిపోయింది. ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు మండల కార్యాలయాలను సందర్శించి పారిశుద్ధ్య లోపంతో ఉన్న వాటిపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పలు సమస్యల పైన మండల కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు టాయిలెట్స్ బాత్రూం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మండల ప్రత్యేక అధికారి స్పందించి చొరవ చూపి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, యువజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**చిన్నశంకరంపేట్ ఆగస్టు 1 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయా, ఎరువుల విక్రయాలను ఈపాస్ ద్వారా నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఎన్ని ఎరువుల గోడౌన్ లు,విక్రయ కేంద్రాలలో విధిగా స్టాక్ బోర్డులు ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన అధిక ధరలకు యూరియాను అమ్మిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు.కృతిమ ఎరువుల కొరతను సృష్టించిన అధిక ధరలకు యూరియాను అమ్మిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- రైతు వేదికలో రేషన్ కార్డులు పంపిణీ




**వెల్దుర్తి ఆగస్టు 1 (సిరి న్యూస్):** ప్రభుత్వం రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా వెల్దుర్తి మండల రైతు వేదికలో శుక్రవారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నర్సాపూర్ శాసన సభ్యులు సునితా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఈ పక్రియ కొనసాగుతుందని తెలిపారు సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించిందని మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వ దృడ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతుందన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఆర్డీవో జై చంద్రా రెడ్డి,తహసిల్దార్ బాలలక్ష్మి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, ఎంపీడీవో ఉమాదేవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత లేని అంగన్‌వాడీ సెంటర్లు

- పట్టించుకోని అధికారులు



**శివంపేట్ ఆగస్టు 1 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో పరిసర ప్రాంతాలలో చెట్లపొదలతో కూడుకొని ఉన్నది. ఇటీవల కొన్ని అంగన్వాడి స్కూళ్లలో పాములు వచ్చిన సంగతి తెలిసిందే. నర్సాపూర్ ప్రాజెక్ట్ సెక్టార్ సమావేశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి ఆదేశాల మేరకు అంగన్వాడీ పాఠశాల పరిసరాల ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని చెప్పడం జరిగింది. కానీ శివంపేట మండల కేంద్రంలోని ఇప్పటివరకు పట్టించుకోని అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు. పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలంటే పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలో గురి అవుతున్నారు. కొన్ని సెంటర్లలో మరుగుదొడ్లు ఉన్న వాడుకోవడం లేదు. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాలు శుభ్రపరిచి తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డ్రైడే ఫ్రైడే



**రామాయంపేట ఆగస్టు 1 (సిరి న్యూస్) :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అనిల,డాక్టర్ హరి ప్రసాద్ మరియు డాక్టర్ నవ్యలతో కలిసి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రామాయంపేట ఒకటవ వార్డులో వైద్య శిబిరాన్ని సందర్శించారు.అలాగే వార్డులో ఆశవర్కర్లు ఇంటింటికి వెళ్లి జ్వర సర్వేను నిర్వహించారు.అలాగే డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు.వర్షాకాలం సీజన్ లో దోమల ద్వారా మలేరియా టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలలో ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించుకోవాలని ప్రజలకు తెలిపారు.కుళాయిలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఎక్కువ రోజులు కుళాయిలలో నీటిని నిల్వ ఉంచకుండా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.మున్సిపాలిటీశానిటేన్ సిబ్బంది లార్వా నిరోధక చర్యలు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి వైద్యధికారులు తెలియజేశారు.అదేవిధంగా సాయంత్రం మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య ఆధ్వర్యంలో దోమల నివారణ కోసం ఉదయం వార్డులో దోమల మందు స్ప్రే చేసి రాత్రి సమయంలో ఫాగింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ,వార్డు ఆఫీసర్ ఎల్లయ్య,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య,వార్డు ఆఫీసర్ రవీందర్, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన యువకులు

- మృతుని కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు



**కౌడిపల్లి, ఆగస్టు 1 ( సిరి న్యూస్) :** మండల పరిధి బూర్గుగడ్డ గ్రామానికి చెందిన మేకలకాడి నాగరాజు 40 గురువారం కౌడిపల్లి నుండి ఇంటికి వస్తున్న క్రమంలో బైక్ ప్రమాదంలో మృతి చెందాడు నాగరాజు అంత్యక్రియలు బూర్గుగడ్డలో నిర్వహించారు ఆర్థికంగా వెనుకబడిన నాగరాజు కుటుంబానికి గ్రామస్తులు గ్రామ యువకులు అండగా నిలిచారు అందరూ కలిసి ఎవరికి తోచిన సాయంగా వారు డబ్బులు పోగు చేసి వచ్చిన 63 వేల రూపాయలను నాగరాజు కుటుంబానికి అందజేశారు. గ్రామస్తులంత నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు మృతుడు నాగరాజుకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు గ్రామస్తులు అండగా ఉండి నిర్వహించారు.






# రామాయంపేటలో వరలక్ష్మీ వ్రతం

**రామయంపేట ఆగస్టు 1 (సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో రెండో శుక్రవారం నాడు శ్రావణ మాసంలో నిష్ఠతో హిందువులు పవిత్రంగా నిర్వహించేటువంటి వరలక్ష్మి వ్రతాన్ని మరియు కుంకుమ పూజ కార్యక్రమాన్ని మహిళలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది వక్త మౌనిక సుంకర మాట్లాడుతూ శ్రావణ మాసం ప్రారంభంలో వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలిచే ఆచారం మనకు ఉందన్నారు.వరలక్ష్మిదేవిని పూజిస్తే అష్టలక్ష్మిలను పూజించినట్లే సమాజంలో మన కుటుంబం క్షేమంగా ఉండాలని అష్ట ఐశ్వర్యాలు కలగాలన్నారు.మన యొక్క సంపద పెరగాలని, కీర్తి ప్రతిష్టలు పెరగాలని సంతోషంగా ఉండాలని ఈ వ్రతాన్ని జరుపుతామన్నారు.భారతమాత కోసం మహిళలందరం కంకణం కట్టుకొని తాము పని చేస్తామన్నారు.అదే కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందూ మహిళలకు ఎలాంటి రక్షణ లేకుండా పోయిందన్నారు.మహిళల రక్షణ కోసం తమను తామే కాపాడుకుంటామన్నారు.హిందువుల ఆలయాలను కాపాడలేని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ మహిళలకు ఆలయాలకు ఎలా కాపాడతారన్నా రు.హైద్రాబాద్ నాంపల్లిలో దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు.అదేవిధంగా పెద్దమ్మతల్లి ఆలయమును రెవేన్యూ అధికారులు పోలీసు యంత్రాంగంతో కూల్చివేయడం జరిగిందని ఇలాంటి ఘటనలకు ఎందుకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా అధికారంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతగా తీసుకొని హిందూ మహిళల ఆలయాల రక్షణకు కట్టుబడి పని చేయాలన్నారు.లేనియెడల తెలంగాణ రాష్ట్రంలో ఉన్న హిందూ మహిళలందరం కలిసి తమ్మును తామే మహిళలను ఆలయలను కాపాడుకుంటామన్నారు.విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ జిల్లా మాతృశక్తి సంయోజిక గౌరిశెట్టి అనంతలక్ష్మి, జిల్లా సత్సంగ్ సంయోజిక తడుపునూరి స్వరూప,జిల్లా మాతృ శక్తి సహ సంయోజిక పబ్బ చంద్రకళ, ప్రఖండ సంయోజిక బొమ్మల లావణ్య ఆర్యవైశ్య సంఘం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తాం

- ఫహాత్ పాషా

**కొల్చారం ఆగస్టు 1 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగిస్తుందని అప్పాజీపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు మహద్భాష అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు ఇంకా అదేనంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని టిఆర్ఎస్ హయాంలో గడచిన పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ప్రస్తుతం కొల్చారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ఎల్ వో సి ల తో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిరుపేద కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉంటున్నారని అన్నారు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలు చిరుగా ముందుకు కొనసాగుతున్నాయని రానున్న స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి సింగిల్ డిపాజిట్ కూడా రాదని ధీమా వ్యక్తం చేశారు.



# రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

- మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ





**పెద్ద శంకరంపేట ఆగస్టు 1 (సిరి న్యూస్) :** పేట పట్టణ కేంద్రం లోని పిఏసిఎస్. జగదాంబ. ధనలక్ష్మి పలు ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చందవద్దని ఎరువులను,అధిక ధరలకు విక్రయించిన, వేరే ప్రోడక్ట్స్,బలవంతంగా అంటగట్టిన,మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలపడం జరిగింది, రైతులు కూడా యూరియాను ఎక్కువగా వాడకుండా తగిన మోతాదులో మాత్రమే వాడాలని, అదేవిధంగా,నానో యూరియాను పంట కాలంలో ఒకటి నుండి రెండుసార్లు స్ప్రే చేసుకోవాలని సూచించడం జరిగింది,

# పంట సాగులో జాగ్రత్తలు పాటించాలి

- మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్



**చేగుంట ఆగస్టు 1 (సిరి న్యూస్) :** చేగుంట మండలం పరిదిలోని మక్కరాజుపేట,గ్రామంలో వరి పంటను చేగుంట మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ పరిశీలించరు. వరి పంటలో అక్కడక్కడ కాండం, తోలచు, పురుగు ను గమనించి, ఈ పురుగు, పిలక దశలో ఆశిస్తే మొవ్వులు ఎండి చనిపోతాయి, చిరుపొట్ట దశలో, ఆశిస్తే తెల్ల కంకులు బయటకు వస్తాయి, ఈ పురుగు నివారణకు,నారు పీకే ఏడు రోజుల ముందు రెండు గుంటల నారుమడి కి 800 గ్రామ్ కార్బోఫురాన్,3జి గుళికలను చల్లాలని.ముదురు నారు నాటేటప్పుడు నారు కొనలను త్రుంచి నాటాలని రైతులకు సూచించారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు



**శివంపేట్ ఆగస్టు 1 (సిరి న్యూస్) :** శివంపేట కేంద్రాలలో మొదటిరోజు భాగంగా శివంపేట్ అంగన్వాడి కేంద్రం 2, గోమారం సెక్టార్ పరిధిలోని ఉసిరికపల్లి తండా అంగన్వాడి లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించచడం జరిగింది. సూపర్వైజర్ సంతోష, వసుమతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కి పుట్టబోయే బిడ్డ కోసం తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియపరచడం జరిగింది. ప్రతి బిడ్డకు పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని అదనపు పోతపాలు పట్టవద్దని తెలిపారు.అనంతరం బాలింత గృహ సందర్శన చేసి బాలింత జాగ్రత్తలు మరియు పిల్లల సంరక్షణ ఏ విధంగా చేసుకోవాలో తెలియవ పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట, భీమ్లా తండా పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

# మండల ఇన్‌చార్జి విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరణ



**వెల్దుర్తి ఆగస్టు 1 (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల నూతన ఇంచార్జ్ ఎంఈఓ గా శుక్రవారం కుకునూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎన్ సీతారాం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు అత్యుత్తమమైన విద్య బోధనను అందించే దిశగా, పాఠశాలలను బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా నిత్యం ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షిస్తానాని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు నాయకులు,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు అభినందనాలు తెలిపారు.

# తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే సంస్కృతి మీది

- మహిళ కౌన్సిలర్లను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం సిగ్గుచేటు
- కలెక్టర్ హైమావతి నిధులు కేటాయించాలి
- అన్ని వార్డులకు కాంగ్రెస్ నాయకులు నిధులు తీసుకు రావాలి
- కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు



**సిద్దిపేట టౌన్, ఆగస్టు 1 (సిరి న్యూస్) :** తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే సంస్కృతి మీదేనంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లపై సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు మండిపడ్డారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,సిద్దిపేట పట్టణ అభివృద్ధే లక్ష్యంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు సూచన మేరకు అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. అమృత్ పథకం కింద మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు చొరవ వల్ల నిధులు రావడంతో, వారి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకున్నట్లు తెలిపారు. అప్పుడైనా, ఇప్పుడైనా తెలంగాణ ప్రజలకు అండగా పెద్ద దిక్కుగా ఉన్నది కేవలం కేసీఅర్ అన్నారు. అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూములు అందించిన ఘనత బిఆర్ఎస్ కే దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం అవకాశం ఇస్తే, అట్టి రేషన్ కార్డులనే మీరిచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కోతల ప్రభుత్వమని నిలపడలేని చేతగాని ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మారారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సిద్దిపేట మున్సిపల్ పరిధిలో రూ.20 కోట్ల మేర అభివృద్ధి పనులకు నిధులను ఆపినట్లు తెలిపారు. ఒకటవ వార్డులో కాకుండా సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 43 వార్డులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిధులు తీసుకువస్తే స్వాగతిస్తామన్నారు. ఎస్ డీ ఎఫ్ ఫండ్ కేవలం కాంగ్రెస్ కౌన్సిలర్లు ఐదు వార్డులకు ఇస్తే మిగతా వార్డులు ఎటుపోవాలని ప్రశ్నించారు. దీనిపై జిల్లా కలెక్టర్ హైమావతి స్పందించి నిధులను సమానంగా అన్ని వార్డులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపే టట అభివృద్ధిపై కక్ష సాధింపు చర్యలు సరికాదని, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్,మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజనర్సింహాలు మున్సిపల్ ను సందర్శించి అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే హరీశ్ రావు 90శాతం పనులను పూర్తిచేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి మిగిలిన పది శాతం చేసేందుకు కూడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. పలువురు కాంగ్రెస్ మహిళ కౌన్సిలర్లను అడ్డుపెట్టుకుని వారి భర్తలు రాజకీయం చేయడం బాధాకరమని తెలిపారు. అవగాహన లేకుండా ఓ కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త మాట్లాడడం సిగ్గుచేటన్నారు. అధికార ప్రతినిధివైతే నీ పార్టీకి పని చేసుకోవాలని,నీకెంత, నాకెంత అంటూ ఇంచార్జీకి ఓ రేటు,ఆయనకో రేటు పెట్టుకొని పైరవీలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాయకం లక్ష్మణ్, బర్ల మల్లికార్జున్, అరవింద్ రెడ్డి, ప్రవీణ్, సద్ది నాగరాజు, సాయన్నింగారి సుందర్, గుండ్ల యోగి, సతీష్, వడ్ల కొండ సాయి, కో అప్షన్ సభ్యులు మేర సతయ్య, సయిద్, నాయకులు వంగ తిరుమలరెడ్డి, అత్తర్ పటేల్, మోహిజ్, బింగి రాజేశం, బచ్చు రమేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కేటాయింపులో కేంద్రం కోత సరికాదు




- సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట టౌన్, ఆగస్టు 1 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రావాలసిన యూరియా కోట తగ్గడం వల్ల రైతులు యూరియా కొరతతో ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వాలు తక్షణమే యూరియా కొరత లేకుండా రైతులకు సరఫరా చేయాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ, మండల, పట్టణ కార్యదర్శుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ,చాలా విరామం తర్వాత రాష్ట్రంలో పడుతున్న వర్షాలను చూసి వ్యవసాయ పనులను వేగవంతం చేయాలని ఆశపడుతున్న రైతులను యూరియా కొరత తీవ్ర నిరాశలోకి నెట్టివేసిందని, వారిని ఆందోళన గురి చేసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన యూరియా కోట తగ్గించడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రావాల్సిన యూరియా విషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అందాల్సిన అన్ని ఎరువులను నిబంధనలకు లేకుండా వారికి ఉన్న వ్యవసాయ భూమిని బట్టి అందించాల్సిన బాధ్యత ఉన్నదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అన్యాయం జరిగినటువంటి నిజమైన అర్హులను గుర్తించి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లను కట్టించి,అర్హులను ఆదుకోవాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధమవుతున్నామని, గ్రామ గ్రామాన పార్టీ నిర్మాణం, పార్టీ బలోపేతం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని,ఎన్నికల్లో గెలిచిన,ఓడిన ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,జాగీర్ సత్యనారాయణ, ఎడల వనేశ్, అందె అశోక్, కొమ్ముల భాస్కర్,జేరిపోతుల జనార్ధన్, కనుకుంట్ల శంకర్,పిల్లి రజిని, మరియు ఆయా మండలాల కార్యదర్శులు బోనగిరి రూపేష్, వేల్పుల శ్రీనివాస్, గజభీంకార్ బన్సీలాల్,శివలింగ కృష్ణ, రామగళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మంత్రుల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం

- చేర్యాల మండల కాంగ్రెస్ నేతలు



**సిద్దిపేట ప్రతినిధి,ఆగస్టు 1 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుండి శభాష్ గూడెం వరకు 13 కిలోమీటర్ల రోడ్డు రూ .30 కోట్లతోతో మంజూరు కావడం పట్ల మండల కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషితో మంజూరు చేయించడం జరిగిందని, మండల అధ్యక్షులు కొమ్ము రవి అధ్యక్షతన, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, రోడ్ అండ్ భవన శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సంబంధిత మంత్రులకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్,మండల,పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.

# 7గురు పేకాట రాయుళ్ల అరెస్ట్



**నారాయణఖేడ్ ఆగస్టు 01 (సిరి న్యూస్ న్యూస్):** కంగ్టి మండల్ భీమ్రా, గ్రామంలో గురువారం అర్ధరాత్రి 12.గంటల సమయంలో గంగిశెట్టి కిరాణా షాపు ముందు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమచారం రావడంతో స్పందించిన కంగ్టి, పోలీసులు ఆడుతున్న స్థావరంపై రైడ్ చేయగా 7,గురు పేకాట రాయుళ్ల ను పట్టుకోవడం జరిగిందన్నారు. వారి వద్ద రూ. 9260/- సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని తర్వాత వారిని కోర్టు లో ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కంగ్టి మండల పరిధిలో ఎవరైన పేకాట ఆడితే పోలీస్ కంగ్టి సెల్ నెంబర్, 8712656734..8712656760 సమాచారం ఇవ్వగలరు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. దీని వల్ల సంసారాలు నాశనమై అప్పుల పాలవుతారని ఇంట్లో గొడవలు మొదలవుతాయని అది ఒక వ్యసనం లాగా మారి తాగుడు కు బానిస దొంగతనాలు చేయడానికి కూడా వెనకాడరని,కావున ఎవరైనా పేకాట ఆడినట్టు మా దృష్టికి వస్తే వారిని పట్టుకుని చట్టరిత్య చర్యలు తీసుకుంటామన్నారు. పేకాట ఆడేవారు ఎంతటి స్థాయిలో ఉన్న వారైనా ఉరుకునే ప్రసక్తే లేదన్నారు.ఈ రైడింగ్ లో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ పంపిణీలో నూతన ఒరవడి

- ముఖ గుర్తింపు విధానం ప్రారంభం

**సిరి న్యూస్ జిన్నారం** పింఛన్ పంపిణీలో నూతన పద్ధతికి అధికారులు శ్రీకారం చుట్టారు. జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో తపాలా శాఖ ఆధ్వర్యంలో ముఖం గుర్తింపు సాంకేతికతను ఉపయోగించి లబ్ధిదారులకు నగదు పంపిణీ ప్రక్రియను ప్రారంభించారు. లబ్ధిదారుల ముఖాలను ప్రత్యేక యంత్రాల సహాయంతో గుర్తించిన తరువాతే పింఛన్ అందజేశారు. ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలను అనుసరించి ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తున్నట్టు తపాలా సిబ్బంది వివరించారు. బోగస్ లబ్ధిదారుల్ని అడ్డుకునేందుకు ఈ సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందనీ తెలిపారు. ఇకపై ప్రతి లబ్ధిదారుడి గుర్తింపు అనంతరమే నగదు చెల్లింపుని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తపాలా సిబ్బందితో పాటు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# గొర్రెలలో వ్యాధి నివారణకు టీకాలు వేయించడమే ప్రధానం

- గొర్రెలకు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు
- నీలి నాలుక వ్యాధితో గొర్ల కాపరులకు తీవ్ర నష్టం
- ఉచిత వ్యాధి నివారణ టీకాల ను గొర్రెల కాపరులు వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 1 (సిరి న్యూస్):** ముందస్తు చర్యలే గొర్రెల ప్రాణాలను కాపాడుతాయని వ్యాధుల నివారణకి టీకాలు ప్రధాన సాధనమని జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య అన్నారు. శుక్రవారం సంగారెడ్డి మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గొర్రెలలో వచ్చే నీలి నాలుక వ్యాధి వల్ల గొర్రెలకాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని గొర్రెలలో నీలి నాలుక వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు కు ఉచితంగా నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నదని గొర్రెల పెంపకం దారులకు సూచించారు. నీలి నాలుక వ్యాధి వైరస్ వల్ల వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన గొర్రెలకు జ్వరం రావడం నోరు వాచి నీరు వదలడం లాంటి లక్షణాలతో గొర్రెలు చివరికి మరణించడంతో గొర్రెల పెంపకం దారులు తీవ్రంగా నష్టపోతున్నారని అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండడం కోసం ప్రభుత్వం గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఉచిత టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలన్నారు. సకాలంలో తమ గొర్రెలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయించడం వల్ల వ్యాధి నుండి తమ గొర్రెలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందన్నారు. తాళ్లపల్లి గ్రామంలో పదిమంది గొర్రెల కాపరులకు చెందిన 900 గొర్రెలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేయించాలని అధికారులకు సూచించారు. గొర్రెల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిణి వసంతకుమారి, పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి...





**హత్నూర, ఆగస్టు 01,(సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని శుక్రవారం నర్సాపూర్ నియోజకవర్గ ఎన్ ఎం ఆర్ యువసేన ఇంచార్జీ హత్నూర గ్రామానికి చెందిన మన్నె వెంకటేష్ నీలం మధు తో చర్చించడం జరిగింది. నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, 42 శాతం రిజర్వేషన్ వస్తే ప్రతి ఒక్కరికీ జరుగుతుందని అన్నాడు. ఈ కార్యక్రమంలో అబులాపూర్ మాజీ సర్పంచ్ సత్య నారాయణ,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేతకిలో భక్తులకు అన్నప్రసాదం



**ఝరాసంగం ఆగస్టు 1 (సిరి న్యూస్) :** దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయనికి శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని ఆలయానికి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.శేకయ్య స్వామి బీదర్ జిల్లా సిందోల్ వాస్తవ్యులు కేతకి అన్నదాన సత్రంలో ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. వారికి కేతకి ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప శాలువతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఇంటర్మీడియట్ అధికారి డీఐఈఓ గోవిందరావుపై చర్యలు తీసుకోండి

- గుర్తింపు లేకుండా నడుస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకొవాలి
- ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి
- ఎం.సురేష్ పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 1 (సిరి న్యూస్):** పటాన్చెరు, జహీరాబాద్ పట్టణంలో ఎలాంటి గుర్తింపు లేకుండా జూనియర్, డిగ్రీ కళాశాలను ఒకే బిల్డింగ్లో నడిపిస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు వేలకు వేలుగా ఫీజులు కట్టించుకుని విద్యార్థులను అడ్మిషన్ చేసుకుంటున్నారు. అయినా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైనది తీరు కాదు అని విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని శుక్రవారం రోజున ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా డిఆర్ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం పీ డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం.సురేష్ మాట్లాడుతూ పటాన్చెరు, జహీరాబాద్ పట్టణంలో గుర్తింపు లేకుండా ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా మిక్స్డ్ ఆకుపేషన్ పర్మిషన్ ఫైర్ సేఫ్టీ పాటించకుండా డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాలలో రెండు ఒకే దగ్గర పక్కపక్కనే క్లాస్ రూమ్ లో రన్ చేస్తున్నారు. అని వారికి ఎలాంటి గుర్తింపు లేకుండా మాకు ప్రభుత్వం నుండి మా కళాశాలకు గుర్తింపు ఉంది అని విద్యార్థులుకి మాయ మాటలు చెప్పి అడ్మిషన్ తీసుకున్నారు. ప్రభుత్వ నుండి ఇప్పటివరకు జాగృతి, మంజీరా జూనియర్ కళాశాలకు ఎలాంటి అనుమతులు రాలేదు, కానీ విచ్చలవిడిగా అడ్మిషన్ తీసుకున్నారు. ప్రభుత్వం నుండి అనుమతి రాకపోతే పరీక్షలు రాసే అవకాశం రాదు. విద్యార్థులు విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమా దం ఉంది. కనుక విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, ఇలా గుర్తింపు లేకుండా రన్ చేస్తున్న యజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చే యాలని గతంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డిఐఈఓ గోవిందరావుకి వినతి పత్రం ఇచ్చిన ఫలితం లేకుండా పోయింది. విద్యార్థుల జీవితాలు లేక లేకుండా పో యింది. ఒక బాధ్యతగల అధికారి అయ్యుండి విద్యార్థుల జీవితాలతో ఇలా నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరించడం సరైన తీరు కాదు అని తక్షణమే సస్పెండ్ చేయాలని డి మాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యా ప్తం గా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సన్నిద్ధమవు తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, అనిల్ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి..




**హత్నూర,ఆగస్టు 01,(సిరి న్యూస్)** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హత్నూర మండలం దౌల్తాబాద్, కాసాలా శివారులో భిక్షాటన చేసుకుంటూ గుర్తుతెలియని వ్యక్తి (వయస్సు 6065) తిరుగుతూ 30 జూలై 2025 న రాత్రి కాసాల దౌల్తాబాద్ శివరిలో ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రమైన గాయాలతో రక్తపు మడుగులో రోడ్డుపై పడుకుని ఉన్న వ్యక్తి ని స్థానికులు గమనించి అంబులెన్స్ కు సమాచారం ఇవ్వగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఇట్టి వ్యక్తి పేరు గ్రామము తెలువడం లేదంటూ గీతల టి షర్ట్, లుంగీ ధరించి ఉన్నాడు.గుర్తు తెలియని వ్యక్తి కి డికొట్టిన గుర్తు తెలియని వాహనం గుర్తించి చర్యలు తీసుకోవాలని కాసాలా పంచాయతీ కార్యదర్శి స్వప్న హత్నూర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ. ఏ శ్రీధర్ రెడ్డి తెలిపాడు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



- **కాజిపల్లి బొల్లారం మధ్య రహదారి అర్ధాంతరంగా వదిలివేత**

# రోడ్డు లేని రూట్..

**జిన్నారం, ఆగస్టు 2 (సిరి న్యూస్):** జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి నుండి బొల్లారం మున్సిపల్ మధ్యలో ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. గతంలో ఉన్న పాత రహదారిని తొలగించిన తరువాత, కొత్త రోడ్డు వేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు సంవత్సరాల క్రితమే కేవలం కంకర పోసి పనులు వదిలేయగా, అప్పటి నుంచి రోడ్డు అభివృద్ధిపై ఎటువంటి కదలిక కనిపించదు. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు సంచరిస్తున్నా, రోడ్డు పూర్తిగా మట్టితో, గుంతలతో నిండి ఉండడంతో ప్రయాణీకులు ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. ప్రస్తుతం ఎటువంటి రహదారి లేకపోవడమే గాక, అధికారులు రోడ్డు వేయకపోవడం మరింత బాధాకరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి, ప్రజలకు తగిన సౌకర్యం కల్పించే విధంగా రహదారిని నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# అర్ధరాత్రి పాడి పశువుల చోరీ





**నారాయణ ఖేడ్ ఆగస్టు తత1 (సిరి న్యూస్ ):** నారాయణ ఖేడ్ మండలం ఆకుల లింగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి తుకారాం కు చెందిన పాడి పశువులు రోజువారి గా తన పొలంలో గురువారం రాత్రి వాటిని కట్టివేసి ఇంటికి వెళ్ళాడు దీంతో దొంగలు ఇతన్నే గమనిస్తూ ఆయన ఇంటికి వెళ్ళింది చూసి ఇదే అదనుగా భావించిన దొంగలు సుమారు రాత్రి 2 గంటల సమయంలో వచ్చి వాటికి మత్తు మందు ఇచ్చి వాహనంలో ఎక్కించే సమయానికి అదే రోడ్డున బైకుపై వెళ్లే వ్యక్తులు గమనించి పక్కన ఉన్న జుకల్ తాండాకు చెందిన గోవింద్ నాయక్ కు సమాచారం ఇచ్చారు.

విషయం తెలుసుకున్న గోవింద్ నాయక్ ఆటాఉటిన అక్కడికి చేరుకొని చూసేసరికి రెండు పశువు లు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని తెలుసుకొని గ్రామంలోని వెళ్లి పశువుల యాజమానికి తెపాడు.. యజమాని వచ్చి చూసే సరికి 2 ఆవులు చోరీకి గురైనట్టు తెలిసింది. మిగతా రెండు జీవత్సవంగా పడి ఉన్నాయి.. ఎటు తోచని ఆయన పశు వైద్యుడు అయిన గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్క రెడ్డి కి సమాచారం తెలియజేయడంతో అదే రాత్రి. ఆయన వచ్చి వాటికి చికిత్స చేశారు. ప్రస్తుతం వాటి పరిస్థి తి మెరుగ్గా ఉందని రైతు తెలిపారు. ఎంతో ప్రాణంగా పెంచుకున్న పాడి పశువులను దొంగిలించిన వారి ఆచూకీ కనుక్కోని నిరు పేదలమైన మాకు న్యాయం చేయాలని నారాయణ ఖేడ్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.

# తారా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 1 (సిరి న్యూస్):** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి కి చెందిన జీవశాస్త్ర విభాగ అధిపతి రమేష్ కు మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో కళాశాల ఎగ్జామినేషన్ బ్రాంచ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ గా పని చేస్తున్న, జీవశాస్త్ర విభాగ అధిపతి అయిన రమేష్ కు మద్రాస్ లోని ప్రెసిడెంట్ కళాశాల, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా లభించడం చాలా సంతోషకరమని, అదే విధంగా డాక్టర్ రమేష్ కళాశాల ప్రిన్సిపల్ గా త్వరలో ప్రమోషన్ పొందాలని అధ్యాపకులు పేర్కొంటూ డాక్టర్ రమేష్ ను కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఐ.క్యూ.ఏ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్, శ్రీనివాస్, ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు బావిలో పడి కూలి మృతి

**నారాయణఖేడ్ ఆగస్ట్ 10 (సిరి న్యూస్):** నియోజకవర్గం కంగ్టి మండలం తుర్కవడగాంలో కాలు జారీ బావిలో పడి ఒకరి మృతి చిందిన సంఘటన. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన సోపాన్ (36) గురువారం స్థానిక శివారులోని ఓ రైతు వద్ద కూలి పనికి వెళ్లాడు. పత్తి చేనులో పవర్ స్ప్రే కోసం అవసరమయ్యే నీళ్లు తేవడానికి బావికెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడు. రాత్రంతా బావి నీళ్లు ఖాళీ చేయగా శుక్రవారం ఉదయం శవం తేలింది.పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# గీతన్నల సామాజిక చైతన్య యాత్రను జయప్రదం చేయండి



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 1 (సిరి న్యూస్):** సంగారెడ్డిలోని ప్రజాసంఘాల కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్రను నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క యాత్ర ప్రారంభం ఆగస్టు 2 ఉదయము 9 గంటలకు కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలోని బస్టాండు వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ప్రారంభించడం జరుగుతుంది. ఆగస్టు 18న సంగారెడ్డిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ముగింపు చేయడం జరుగుతుంది. కావున గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు గౌడ ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు అందరూ పాల్గొని ఈ యొక్క సామాజిక చైతన్య యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆశన్న గౌడ్ జిల్లా అధ్యక్షులు, జి.జంగన్న గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజన్న గౌడ్, జిల్లా కార్యదర్శులు ప్రసాద్ గౌడ్, రంగా గౌడ్, రామా గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు, ఎస్ నాగరాజు గౌడ్, ఎస్ రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ హరీష్ గౌడ్ నరసింహ గౌడ్, మల్లేశం గౌడ్, శ్రీధర్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, పాల్గొంటారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.